నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట సోమవారం 19-05-2025 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 4 సంచిక:74 పేజీలు: 4 వెల: రూ.1/-


## డాక్టర్ గా మారిన మంత్రి నాదెండ్ల

రాజకీయ వేత్తగా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా నిత్యం ప్రజాసేవలో తలమునకలై ఉండే నాదెండ్ల మనోహర్, శనివారం కొల్లిపరలో ఓ కొత్త అవతారమెత్తారు. వైద్యుడిలా మారి, సామాన్య ప్రజలతో మమేకమై, వారి ఆరోగ్య సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ, వారికి అండగా నిలిచారు.

## బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



7

## గుల్జార్‌హౌజ్‌లో ఘోర అగ్ని ప్రమాదం



- ప్రమాదంలో 17 మంది మృతి పట్ల సీఎం తీవ్ర విచారం
- విచారణకు ఆదేశం, కారణాలపై ఆరా
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన

హైదరాబాద్,మే18,(నిజం చెపుతాం) హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. ఈ దురదృష్టకర సంఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన స్పందించారు. అగ్నిమాపక, పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సహాయక చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు ఆరా తీశారు.ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి గల కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

## గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసింది



- గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు
- ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న ప్రధాని మోదీ
- మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటన
- అలాగే గాయపడిన వారికి రూ. 50వేల పరిహారం ఇస్తామని వెల్లడి- ఈ దుర్ఘటనపై సీఎం చంద్రబాబు సంతాపం

7

న్యూఢిల్లీ,మే18,(నిజం చెపుతాం) ఆదివారం ఉదయం చార్మినార్ పరిధిలోని గుల్జార్‌హౌస్‌లో సంభవించిన అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురి కలిచివేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ప్రధాని... క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50వేల పరిహారం ఇస్తామని తెలిపారు.

## ఘోర అగ్ని ప్రమాదం



హైదరాబాద్,మే18,(నిజం చెపుతాం) హైదరాబాద్ లో ఆదివారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఆదివారం తెల్లవారుజామున చార్మినార్ సమీపంలో ఉన్న గుల్జార్‌హౌస్‌లో మంటలు చెలరేగాయి. భవనం మొదటి అంతస్తులో భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. ఈఘటనలో చనిపోయిన వారి సంఖ్య 16కు చేరింది. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మృతులను అభిషేక్ మోడీ (30), ఆరుషి జైన్ (17), హర్షలి గుప్తా (7), శీతల్ జైన్ (37), రాజేందర్ కుమార్ (67), సుమిత్ర (65), మున్ని బాయి (72), ఇరాజ్ (2)లుగా గుర్తించారు. కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన గురించి ఆరా తీశారు. అధికారులను అడిగి ప్రమాదానికి సంబంధించి వివరాలను తెలుసుకున్నారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ను వెంటనే ప్రమాదాస్థలికి వెళ్లాలని ఆదేశించారు.

**మీరౌచౌక్లోని గుల్జార్హౌస్లో భారీ అగ్నిప్రమాదం 17 మంది మృతి... 8 మంది చిన్నారులే**

- చార్మినార్ సమీపంలోని గుల్జార్‌హౌస్‌లో చెలరేగిన మంటలు
- భవనం మొదటి అంతస్తులో భారీగా ఎగసిపడ్డ అగ్నికీలలు
- మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులు
- ఈ ఘటనపై ఆరా తీసిన సీఎం రేవంత్ రెడ్డి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం ఆదేశాలు

## దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి



4

**కూర్చోలేదు, అమ్మ ఆకలి అనలేదు**

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ ఓల్డ్ హాఫీజ్ పెట్ మే 18, నిజం చెపుతాం : కొండాపూర్ డివిజన్ ఓల్డ్ హాఫిజ్ పెట్ నిరుపేద కుటుంబానికి చెందిన యాస్మిన్ బేగం ఫిరోజ్ దంపతుల మొదటి కూతురు అయినా ఖాతిజ తయ్యాబా కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 2021 పుట్టిన తర్వాత సిజార్స్ రావడం వల్ల అప్పటికప్పుడు నీలోఫర్ హాస్పిటల్ కి పంపించడం జరిగింది. అక్కడ మూడు రోజులు ట్రీట్మెంట్ చేసిన తర్వాత పాపకు బ్రెయిన్ డ్యామేజ్ అయిందని డాక్టర్స్ చెప్పారు. కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందని మేము ఉదయం హాస్పిటల్ కి వెళ్తే ఇప్పుడే డెలివరీ టైం కాలేదు రాత్రికి రండి అని చెప్పారు

## మళ్లీ ఉద్ధృతంగా కరోనా వ్యాప్తి...

- ఆసియా దేశాల్లో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- హాంకాంగ్, సింగపూర్‌లలో ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య అధికం
- వ్యాక్సిన్ రోగనిరోధక శక్తి తగ్గడమే కారణమంటున్న నిపుణులు



7

## మద్యం ధరలు పెంచి ఖజానా నింపుకోవడమేనా మార్పు?

- బీర్లు, బార్లను నమ్ముకొని కాంగ్రెస్ పాలన: హరీశ్
- ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' ఇదేనా అని నిలదీత
- పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడానికి సిద్ధమయ్యారు
- కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను అటకెక్కించి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించింది
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలి, కేవలం ఎక్సైజ్ ఆదాయం పెంచుకోవడంపైనే దృష్టి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

7



హైదరాబాద్,మే18,(నిజం చెపుతాం) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యం ధరలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. బీర్లను, బార్లను నమ్ముకుని, మద్యం అమ్మకాల ద్వారా ఖజానా నింపుకోవడమే 'మార్పు' అని ప్రస్తుత ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు.

## గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి

- చార్మినార్ వద్ద గుల్జార్‌హౌస్‌లో ఘోర అగ్నిప్రమాదం
- ఘటనలో 17 మంది మృతి
- మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వానికి కేసీఆర్ సూచన
- బాధితులకు పార్టీ అండగా ఉంటుందన్న కేటీఆర్



## పాకిస్థాన్‌లో లష్కరే ఉగ్రవాది అబు సైఫుల్లా హతం

- సింధ్ ప్రావిన్స్‌లో గుర్తుతెలియని వ్యక్తుల కాల్పులు
- నాగ్‌పూర్ ఆర్ఎస్ఎస్ కార్యాలయం దాడిలో ప్రధాన సూత్రధారి
- రాంపూర్, బెంగళూరు దాడుల్లోనూ కీలక పాత్ర
- ప్రభుత్వ భద్రత ఉన్నప్పటికీ హత్య



7

## హర్యానాలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్



7

## కాల్పుల విరమణ ఒప్పందానికి తుది గడువేమీ లేదు




7

## ఆధునిక ఆయుధాల సమీకరణే ప్రధాన లక్ష్యం



- సుమారు రూ.40,000 కోట్ల బడ్జెట్‌కు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం
- ఆయుధ నిల్వల భర్తీ, ఆధునిక ఆయుధాల సమీకరణే ప్రధాన లక్ష్యం

న్యూఢిల్లీ,మే18,(నిజం చెపుతాం) పాకిస్థాన్ తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000 కోట్ల పరిమితితో అత్యవసర ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ - ఈపీ) అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ తాజా నిర్ణయం (ఈపీ-6) ద్వారా ఆర్మీ, వైమానిక దళం (ఐఏఎఫ్), నౌకాదళం తమ ఆయుధ నిల్వలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఖాళీ అయిన వాటిని తిరిగి భర్తీ చేసుకోనున్నాయి.

# మంత్రి తుమ్మలను కలిసిన నల్గొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి...

మునుగోడు మే 18 (నిజం న్యూస్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఆదివారం నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి. మర్యాద పూర్వకంగా కలిసిన ఈ సందర్భంగా రాష్ట్రంలోని సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదేవిధంగా సహకార సంఘంలో సభ్యత్వం కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా త్వరితగతిన అందేలా చూడాలని, సబ్సిడీపై ఎరువులు విత్తనాలు ఇచ్చేలా చొరవ చూపాలని విన్నవించారు. వీటితోపాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు 50% సబ్సిడీతో రుణాలు అందేలా ప్రణాళిక సిద్ధం చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విన్నవించారు. తన నల్లగొండ డిసిసిబి బ్యాంకు లాభాలను, రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. వీటి అన్నిటిని విన్న మంత్రి సానుకూలంగా స్పందించి సహకార



సంఘాల బలోపేతానికి సాయి శక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు...

# డిండి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

డిండి మే 18, నిజంచెపుతాం : బిఆర్ఎస్ పార్టీ డిండి పట్టణ అధ్యక్షుడు గిరామోని శ్రీను ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు నేడు హాస్పిటల్ కి వెళ్లి శ్రీను ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర రావు,పున్న లింగమయ్య,రామస్వామి, గొడుగు శ్రీశైలం, లక్ష్మయ్య,చంద్రయ్య తదితరులు ఉన్నారు.



# గుట్టుగా సార బెల్లం అమ్మకం, - తనిఖీల జాడేది?

డిండి మే18,నిజంచెపుతాం : రోజురోజుకు పెరుగుతున్న మద్యం ధరలతో పల్లెల్లో గిరిజన తండాల్లో గుడుంబా గుప్పు మంటుంది.కొన్ని రోజులుగా కఠిన నిబంధనలతో దగ్గ ముఖం పట్టిన తాజాగా బెల్లం అమ్మకము ఎక్కువైపోయింది. అడ్డగోలుగా తయారు చేస్తే గ్రామాలతో పాటు పట్టణాలకు సైతం రవాణా చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు మారుమూల ప్రాంతాల్లో విచ్చలవిడిగా మద్యం అవుతుందని ప్రజలు వాపోతున్నారు.సారా తయారీకి ఉపయోగించే బెల్లం పట్టుక నవ సాగరం మార్కెట్లో విరివిగా లభిస్తున్నా, వాటిని నివారణ కు ఎక్సైజ్ శాఖ వారు చర్యలు తీసుకోకపోవడంతో తయారయ్య అధికమైందని మండల ప్రజలు వాపోతున్నారు. లభ్యత పెరుగుటడంతో పాటు నిత్యం గ్రామాల్లో గొడవలు చోటు చేసుకుంటున్నాయి యువత సారాయిస్ కి బానిసలుగా మారి నిండు ప్రాణాలను బలి కొంటున్నారు. డిండి మండల కేంద్రంలో ఒక కిరాణా వ్యాపారి విరివిగా కోరాబం పట్టిక అనుకున్న ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా మాములు దండుకుంటూ ఏమి ఎరుగనట్లుగా వ్యవహారిస్తున్నారని మండల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యాపారి



వినియోగదారులకు ఒక బంపర్ ఆఫర్ ఇస్తున్నాడు బెల్లం కావాలంటే వంట సరుకులు తీసుకున్నట్లయితేనే ఇస్తానని లేకుంటే బెల్లం పట్టికను ఇవ్వనని శరత్ పెడుతున్నాడని వినియోగదారులు (సారా తయారీదారులు) బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికైనా సదరు వ్యాపారి పై చర్యలు తీసుకొని బెల్లం పట్టికను అమ్మకుండా చూడాలని మండల ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

# 25 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థుల

**- చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్న పూర్వవిద్యార్థులు.**

ఆలేరు మే 18 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయం లో 1999- 20 సంవత్సరం ఎస్.ఎస్.స్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి విచ్చేసినటువంటి పూర్వ విద్యార్థులు అప్పటి ఆచార్యుల గురువుల యొక్క విద్యను,క్రమశిక్షణ,జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ విద్యార్థులంతా చాలా ఆహ్లాదంగా గడిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండిరాజుల శంకరాచార్యులు మాట్లాడుతూ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ చేసుకున్న సందర్భం అద్భుతమైనదనీ,చాలా కాలం తర్వాత పూర్వ విద్యార్థులు కలవడం అనేక రంగాలలో గొప్పగా సెటిల్ అయిన విద్యార్థులను చూస్తే చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఇందులో భాగంగా గడిచిన 25 సంవత్సరాలలో కష్టసుఖాలను పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకుని వారి అనుభవాలను చెప్పుకోవడం




జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవులు,కుమారస్వామి,వెంకటప్రసాద్,మధు,వెంకటేష్,ప్రసాద్, పా రిజాత పుష్పం,సుశీల,పీ.ఈ.టి రమాదేవి,పూర్వ విద్యార్థులు వై. శివకుమార్, బి. మల్లేష్, సయ్యద్ మహ్మద్.ఘోరి,శ్రావణ్,ప్రదీప్,పర మేశ్వర్,సిద్ధిరాజ్,విష్ణువర్ధన్,బైరి మహేందర్,ఘనగని శోభ,సుకన్య,సుజాత,దూడలభవాని,పల్లె గంగాభవాని,గాడిపల్లి లావణ్య,ముప్పు కవిత లు పాల్గొనారు.

# శ్రీలతకు "ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ "అవార్డుల

నేరేడుచర్ల మే 18(నిజం చెపుతాం న్యూస్): ఇంపార్టెంట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలతకు అవార్డుల పంట పండింది. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ అత్యుత్తమ పురస్కారమైన రీజనల్ బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డుతో పాటు స్పీకర్ కాంటెస్ట్ అవార్డులకు ఎంపికై ఆ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు గంపా నాగేశ్వరరావు, చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు. వీరవెల్లి శ్రీలత వాసవి క్లబ్ ద్వారా విశేష రీతిలో సేవలందిస్తూనే నేరేడుచర్లలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ లో చేరి హరివిల్లు క్లబ్ ద్వారా సమాజ అభివృద్ధి కొరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులకు అనేక మోటివేషనల్ క్లాసులు నిర్వహిస్తూ ఆడపిల్లల సురక్షితం కోసం బాల సురక్ష వాలంటీర్ గా క్లాసులు నిర్వహిస్తూ వస్తున్నారు. రీజినల్ రీజియన్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్ ప్రోత్సాహంతో ఈపీఎస్ యంగ్ మైండ్స్ టి.టి.డబ్ల్యూ.ఎస్.బ్యాచ్ కి మెంటరుగా వ్యవహరిస్తున్నారు. శ్రీలత సేవలను గుర్తించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు జేవీ శ్రీరామ్ చేతులమీదుగా రీజనల్ లెవెల్ 2025 బెస్ట్ ఇంపాక్ట్ క్లబ్




అవార్డు తో పాటు స్పీకర్ కాంటెస్ట్ అవార్డులకు ఎంపిక చేసి అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ఇంపాక్ట్ ట్రైనర్ గా బాల సురక్ష వాలంటీర్ గా విజ్ఞానాన్ని నలుగురికి పంచుతూ పేద వర్గాల ప్రజలకు సేవలందిస్తూ సేవా రంగంలో మరింత రాణిస్తానన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆశిస్తున్నారు.

# అమరత్వానికి ఇరవై ఏండ్లు!

**- ఆదర్శాలను,ఆశయాలను సజీవంగా నిలబెడుదాం!!**

**- కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న వర్ధంతి సభ లో,సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నేతల ఉద్ఘాటన**

**ఆలేరు మే 18 (నిజం చెపుతాం)సీపీఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ** సీనియర్ నాయకులు,టంగుటూరు మాజీ సర్పంచ్,ప్రతిఘటనోద్యమ అమర వీరులు కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న అమరత్వానికి ఇరవై ఏండ్లు నిండాయని,కామ్రేడ్ ధర్మన్న ఆలేరు విప్లవోద్యమం లో అనేక ఆటుపోట్లను,శత్రు దాడులను,పోలీస్ నిర్బంధాన్ని అధిగమిస్తూ విప్లవ నిర్మాణ పురోగమనానికి అంకితమై ముందుకు సాగదని,అమరుల ఆశయాలను సజీవంగా నిలబెట్టడానికి,పీడిత ప్రజల విముక్తే లక్ష్యంగా నూతన ప్రజాస్వామిక విప్లవం పరిపూర్తి చేయడానికి కార్యోన్ముఖుల మవుదామని ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి,సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ లు పిలుపు నిచ్చారు.ఆదివారం నాడు ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న ఇరవైయవ వర్ధంతిని నిర్వహించారు.కామ్రేడ్ ధర్మన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ స్మారక స్థూపం వద్ద జెండాను ఎగురవేశారు.అనంతరం జరిగిన వర్ధంతి సభ లో బిక్ష పతి,జనార్ధన్ లు మాట్లాడుతూ నేడు బీ జే పీ మోడీ ప్రభుత్వం విధానాల మూలంగా దేశంలో ప్రజా అనుకూల పరిస్థితుల స్థానం లో ప్రతికూల పరిస్థితులు రాజ్యమేలు తున్నాయని ఫలితంగా ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.ఏప్రిల్ 22 న పహల్గాం ఘటన దేశ ప్రజలను తీవ్ర ఆందోళనలకు గురి చేసిందని



ఆవేదన వ్యక్తం చేశారు.పహల్గాం ఘటన యొక్క మూలాలను ప్రజలకు తెలియజేయాలని,పాకిస్థాన్ ఇండియా మధ్యన యుద్ధం నివారణకు అమెరికా మధ్యవర్తిత్వం అనేది ఆక్షేపనీయమని,యుద్ధం వద్దు శాంతిని కాపాడే చర్యలను చేపట్టాలని కోరిన ప్రజలను,ప్రజాస్వామిక వాదులను,మేధావులను లక్ష్యంగా చేసుకొని దేశ ద్రోహులుగా చిత్రించిన ఆర్ఎస్ఎస్,బీ జే పీ శక్తులు అమెరికా మధ్యవర్తిత్వాన్ని ఏమనాలని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్,టంగుటూరరు గ్రామ మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,పార్టీ ప్రజా సంఘాల జిల్లా,డివిజన్ నాయకులు ఆర్.సీత,కల్లెపు అడివయ్య,పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి,ఇక్కిరి శ్రీనివాస్,శికిలం కుమారస్వామి,ఆర్.ఉదయ్,చిర బోయిన కొమురయ్య,కొత్తపేట వీరమల్లు,మారుజోడు కుమార్,కల్లెపు శంకర్,గడ్డం మంకయ్య,మామిడాల బాల మల్లేష్,మామిడాల ప్రవీణ్,పంజాల మురళి,నల్ల నర్సింగరావు,ఇక్కిరి బీరయ్య,ఇక్కిరి సంపత్,కుర్రి మార్కండేయ,ఇక్కిరి మధు,కడకంచి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి టీజీ భరత్‌ను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి

ఆలేరు మే 18 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు,ఆధ్యాత్మిక వేత్త వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఆహారశుద్ధి మంత్రి టీజీ భరత్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఆర్యవైశ్య ముద్దు బిడ్డ ప్రముఖ వ్యాపారవేత్త,మాజీ మంత్రి టీజీ వెంకటేష్ తనయుడు టీజీ భరత్ యువతకు ఆదర్శమని,తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ,మంచి గుర్తింపు తెచ్చుకుని ముందుకు సాగుతున్న టీజీ భరత్,భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ టీజీ భరత్ వారి కుటుంబం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ముక్కోటి



దేవతలను వేడుకోవడం జరిగిందని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రసాదం అందజేయడం జరిగిందన్నారు.

# గ్రంథాలయ పిటిఎస్ సిబ్బందికి వేతనాలు పెంచాలి

హుజూర్ నగర్ మే 18 నిజం చెపుతాం న్యూస్ రాష్ట్రంలోని ప్రభుత్వ గ్రంథాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్స్ ల వేతనాలు పెంచేందుకు కృషి చేయాలని శుక్రవారం హైదరాబాదులో టి ఎన్ జీవో ఎస్సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి . డా ఎస్ ఎం ముజీబ్ హుస్సేని కి పి టి ఎస్ యూనియన్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది,

మేము గ్రంథాలయ సంస్థనే నమ్ముకుని గత, 25 సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నామని, ప్రస్తుతం 6000/ రూ,, ఇస్తున్నారని, ఈ తక్కువ వేతనంతో కుటుంబాన్ని పోషించడం చాలా భారంగా ఉందని వారు ఆవేదనతో వాపోయారు, ఇప్పటికైనా తమరి ద్వారా మా ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేసి మా వేతనాలను పెంచి మా కుటుంబాలను ఆదుకొనగలరని వినతి పత్రం ఇవ్వడం జరిగింది,

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు శాగంటి అయోధ్య



పార్ట్ టైం స్వీపర్స్ రాష్ట్ర అధ్యక్షులు-పిట్ట హుస్సేన్ ప్రధాన కార్యదర్శి-కస్తాల మధు, ఉపాధ్యక్షులు-సయ్యద్ సలీం గారు, అంకుష్ కుమార్

కోశాధికారి- కంభంపాటి మధుసూదన్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో చేరికలు

గరిడేపల్లి మే 18 (నిజం చెపుతా) వెలిదండలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో 12 కుటుంబాలు చేరికలు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పార్టీలోకి ఆహ్వానించి వారికి విప్లవ స్వాగతం పలికారు. సుమారు ఒక సంవత్సరం క్రితం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నుండి కొంతమంది నాయకుల మోసపూరిత మాటలతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళాం కానీ ఆ పార్టీ విధానాలు పద్ధతులు మాకు నచ్చక సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అయినా మాతృ సంస్థలోకి మళ్లీ మేము తిరిగి చేరుతున్నామని తెలియజేయడం జరిగింది. చేరిన వారిలో గండు శ్రీను, గండు నాగేష్, పిల్లుట్ల రాములు, వీసాల అప్పన్న, గండు చిన్న కోటయ్య, సిహెచ్ నారాయణ, సిహెచ్ లక్ష్మయ్య, గండు రాంబాబు, పిల్లుట్ల లక్ష్మి, గండు చంద్రకళ, గండు ఆదిలక్ష్మి, గండు లక్ష్మి, గండు సైదులు, గండు మహేష్, పెద్ద



చంద్రకళ, వీసాల బ్రహ్మయ్య చేరిన వారిలో ఉన్నారు. పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ పెద్ద సాంబయ్య, మాజీ సర్పంచ్ మహాశక్తి అంజయ్య, తాల్లూరు చిన్న సూర్యం, చింతమల్ల అంజయ్య, వల్లపు దాస్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా కడియాల అప్పయ్య ఏకగ్రీవ ఎన్నిక

గరిడేపల్లి మే 18 (నిజం చెపుతాం) ఆదివారం రోజు గరిడేపల్లి మండలం గానుబండ గ్రామంలో జరిగిన సిపిఐ మండల మహాసభలో, కడియాల అప్పయ్య మండల కార్యదర్శి గా,సహాయ కార్యదర్శి గా పోటు పూర్ణచందర్ రావు లతో పాటు మరో ఏడుగురిని నూతన కార్యవర్గ సభ్యులు గా 18 మందితో నూతన కౌన్సిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మండల కేంద్రం లో ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల కార్యదర్శిగా ఎన్నికైన కడియాల అప్పయ్య మాట్లాడుతూ, నా పై నమ్మకం తో మండల కార్యదర్శి గా ఎన్నుకొన్న మండలం లోని పార్టీ శ్రేణులకు, జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మండల ప్రజల సమస్యల పై పోరాటాలు చేయటం తో పాటు, మండలం లో పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రటరీలను, సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, గానుగబండ గ్రామ సిపిఐ సెక్రటరీ పోకల ఆంజనేయులు, సహాయ సెక్రటరీ షైక్ పీర్ సాహెబ్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు, మెండే లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తాళ్ల తిరపయ్య, రెడపంగు సైదులు తదితరులు అభినందనలు తెలిపారు.

# బిల్లిపాడు గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జక్కంపూడి చంద్రశేఖర్

తల్లాడ మే 18 (నిజం చెప్తాం) ఈరోజు తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జక్కంపూడి చంద్రశేఖర్ జూనియర్ ఎన్టీఆర్ నందమూరి తారక రామారావు 20వ తారీకు పుట్టినరోజు సందర్భంగా మరియు అడ్వాన్సా బిల్లుపాడు గ్రామంలో ఎన్టీఆర్ యూత్ ఆధ్వర్యంలో ఈరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క రక్తదాన శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి అరటి పండ్లు కూడా పంపిణీ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి రేగళ్ల నరసింహారావు నారపోగు ప్రసాదరావు దీవెన సుబ్బారావు విజయ్ ఎన్నిక సురేష్ రేగళ్ల శ్రీను తదితరులు పాల్గొనడం జరిగినది



# పొంగులేటికి నీరా'జనం'..

**- ఘనస్వాగతం పలికిన అభిమానులు- పలు శుభకార్యక్రమాలకు హాజరు**

పాలేరు, మే 18 ( నిజం చెపుతాం న్యూస్ )కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మం, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నీరా'జనం' పలికారు. కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాలకు హాజరైయ్యారు. కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం గొల్లగూడెంలో జరిగిన బత్తుల నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. పాలేరు నియోజవకర్గంలోని కూసుమంచిలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సింహారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధర్మతండాలో గుగులోత్ ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నేలకొండపల్లి మండలం అమ్మగూడెంలో పసుపులేటి సత్యనారాయణ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు తండా, కస్నాతండా, తనగంపాడు, తీర్థాల గ్రామాల్లో



జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కాచిరాజుగూడెంలో పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఖమ్మం నియోజకవర్గంలోని ఎస్ఆర్ హోమ్స్ లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం కట్టకూరు, ముదిగొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

# బోనకల్ స్టడీ సర్కిల్లో పాఠాలు ప్రారంభం

**- బోధించిన బండారు**

బోనకల్, మే 18. నిజం చెపుతాం: బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు ఆదివారం స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. ఈ స్టడీ సర్కిల్ లో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య జీవిత చరిత్ర–పార్టీ విశిష్టత అనే పాఠాన్ని ఖమ్మం జిల్లా రాజకీయ విద్యా విభాగం కన్వీనర్ బండారు రమేష్ బోధించారు. సుందరయ్య జీవితం ఒక్క కమ్యూనిస్టులు కే కాకుండా అన్ని రంగాల ప్రజలకు ఆదర్శమని, ఆయన సమాజంలోని కుల వివక్షత, అంటరానితనం చూసి చలించిపోయారని అసమానతలు లేని, అంతరాలు లేని సమాజం కోసం ఆయన విశేష కృషి చేశారని, ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మితమైనదని, పిల్లలు పుడితే ఉద్యమానికి, దేశానికి సేవ చేయలేనని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ చేయించుకున్నారని, ఆయన పేరును కూడా సామాన్యునిగా సుందరయ్య అని మార్చుకున్నారని, ఆయన అత్యంత నిరాడంబర జీవితం గడిపారని అందుకు ఉదాహరణ అసెంబ్లీకి సైకిల్ పై వెళ్లేవారని నేటి తరానికి ఆయన జీవితం ఎంతో ఆదర్శమని బండారు రమేష్ బోధించారు. ఈ వారానికి స్టడీ సర్కిల్ 25 వారాలు పూర్తి చేసుకున్న సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఈ 25 వారాలలో ఎక్కువ స్టడీ సర్కిల్ క్లాసులకి హాజరైన బూర్గుల అప్పాచారి నీ స్టడీ సర్కిల్ కమిటీ అభినందించింది. ఈ సందర్భంగా ఆయనకు సుందరయ్య చిత్రపటాన్ని, సుందరయ్య రచనల సంకలనం అనే పుస్తకాన్ని బండారు రమేష్ చేతుల మీదుగా అప్పాచారి కి అందజేయడం జరిగింది. ఈ క్లాసులకి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, బోనకల్ మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, దొండపాటి సత్యనారాయణ, తుళ్లూరి రమేష్, జొన్నలగడ్డ సునీత, నిమ్మల రామారావు, సీనియర్ జర్నలిస్ట్ తేన వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు,మహిళ సంగం నాయకులు బంధం వెంకటరాజ్యం, ఉప్పర నవ్య , పార్టీ శాఖ కార్యదర్శులు ఉప్పర శ్రీను, కుక్కల కోటేశ్వరరావు, కొంగర భూషయ్య, పార్టీ సీనియర్ రావుల వెంకటేశ్వర్లునాయకులు చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్, గద్ద రామారావు, కొండేటి అప్పారావు, శాఖ సభ్యులు రచ్చ మధు, చేపూరి వెంకటేశ్వర్లు,కొమ్మినేని పురుషోత్తం, కొమ్మినేని సీతారాములు, రావుల వెంకటేశ్వర్లు, గంగదేవ నరసింహారావు, గద్దల సుందర్రావు, కే జయరాజు, ఆర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.







# పేదల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య..

**- సిపిఐఎం ఆధ్వర్యంలో ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సభ**

భద్రాచలం మే 18 నిజం చెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య అని సిపిఐ ఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కార్యదర్శివర్గసభ్యులు యం.బినర్సారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. ఆదివారం ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సందర్భంగా స్థానికచందర్రావుభవన్ లో సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి సభను నిర్వహించారు ఈ సందర్భంగా సీతారామయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బండారు శరత్ బాబు మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించిన సీతారామయ్య కార్మికుల పక్షపాతిగా అనేక పోరాట నిర్వహించారని గుర్తు చేశారు. పార్టీకి మొదటి తరం నాయకులుగా పిలిచే బండారు చందర్రావు ఎలమంచి సీతారామయ్య టీవీఆర్ చంద్రం బిఎస్ రామయ్య లు మూల స్తంభాలుగా భద్రాచలం నియోజవర్గంలో పార్టీని విస్తరింప చేశారని అన్నారు. పార్టీని వీడాలని నక్సలైట్లు అనేకసార్లు సీతారామయ్యను బెదిరించిన కుటుంబ సభ్యులపై దాడి చేసిన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నా ప్రాణాలను విడుస్తాను గాని పార్టీని ప్రజా పోరాటాలను విడిచేది లేదని సీతారామయ్య తెగేసి చెప్పారని శరత్ బాబు అన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఏ పేదవాడికి కష్టం వచ్చినా గుర్తుకొచ్చే పెద్దాయన సీతారామయ్య అని అటువంటి అమరవీరుడి చరిత్రలను నేటితరం యువత తెలుసుకోవాలని



అన్నారు.ఎలమంచిసీతారామయ్య స్వతాగా రైతు అయినప్పటికీ వ్యవసాయ కూలీల పక్షాన పోరాటాలు చేసి కూలి రేట్లు పెంచేందుకు కృషి చేశారని అనేక సందర్భాలలో సీతారామయ్య కూలీల పక్షాన నిలబడటాని జీవించుకోలేని భూస్వాములు సీతారామయ్యను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు ప్రజా పోరాటాలను ఉధృతం చేయటమే సీతారామయ్య వంటి అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నియవాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ ఎస్ అజయ్ కుమార్ సంద్ర భూపేంద్ర డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు రవి తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య బోనం ఎత్తిన పొంగులేటి సతీమణి

పాలేరు, మే18 ( నిజం చెపుతాం న్యూస్ ) ముదిగొండ మండలం బాణాపురం, వల్లభిలో కాటమయ్య బోనాలు మరియు వివాహ వేడుకలకు హాజరైన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు వట్టికూటి సైదులు గౌడ్,న్యూ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య,సయ్యద్ రఫీ తదితరులు ఉన్నారు.



# మే 31న భద్రాచలం ఐటిడిఏ ధర్నాను జయప్రదం చేయండి

**- పాయం.రాష్ట్ర అధ్యక్షులు పిలుపు.**

భద్రాచలం మే 18 నిజం చెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఆదివారం నాడు గొల్లగుట్ట రోడ్ లో ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులుపాయంసత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్ళు గడిచినా షెడ్యూల్ ఏరియా ముఖచిత్రంలో అభివృద్ధి మరియు విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో రాజకీయ రిజర్వేషన్లలోవెనుకబాటుతనానికిగురవుతున్నారనిఇది యావత్తు భారతదేశంలో గాని రాష్ట్రంలో గాని జగమెరిగిన సత్యంఅనినిరూపణఅవుతున్నదని అన్నారు.భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల మంజూరు చేయాలని గత కొంత కాలం నుండి గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రం ఉద్యమాలు చేస్తున్నప్పటికీ అటు కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఏమాత్రం ఆదివాసుల ఉద్యమాలను పరిగణలోకి తీసుకోవడం లేదని విమర్శించారు.5వ షెడ్యూల్ ఏరియాలలో గతంలో జీవో నెంబర్ 3 అనుగుణంగా 100% రిజర్వేషన్ అమలులో ఉండి స్థానిక నిరుద్యోగ ఆదివాసీలకు 29 శాఖలో నిరుద్యోగ ఆదివాసీలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని. ఆ జీవోని కొంతమంది గిరిజనేతరులు జీర్ణించు కోలేనివారు. సుప్రీంకోర్టులో కేసు వేసి కొట్టివేయడానికి ప్రధాన భూమిక పోషించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన.



దగ్గర్నుండి షెడ్యూల్ ఏరియాలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ షెడ్యూల్ ఏరియా చట్టాలను పరిగణలోకి తీసుకోవడం లేదని అన్నారు.ఐటిడిఎపరిధిలో గల స్పెషల్ డిఎస్సి ని భారత పార్లమెంటు రూపొందించిన (పేషా) చట్టమును షెడ్యూల్ ఏరియాలలో పటిష్టంగా అమలు చేయకుండా.రాజకీయ పలుకుబడితో ఆ చట్టమును తుంగలో తొక్కి మైదాన ప్రాంత రిజర్వేషన్లు తీసుకురావడం వలన ఏజెన్సీ ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతుందని దీనిలో భాగంగానే జీవో నెంబర్ త్రీ ని పునరుద్ధరణ చేయాలనే డిమాండ్తో ఈనెల 31 భద్రాచలం ఐటీడీఏ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యలగల చందర్రావు పూనెం వరప్రసాద్ శరెం సుధాకర్ శరెం రవీంద్ర పాలెం నాగరాజు పాల్గొన్న రు.

# గొమ్ముగూడెం పంచాయతీలో రెండవ ఇసుక క్వరీ.. ప్రారంభం





చర్ల మే 18( నిజం చెపుతాం)గొమ్ముగూడెం పంచాయతీలో ఆదివారం రెండవ ఇసుక క్వారీ ఆదివారం ప్రారంభించారు గతం 2012లో అడవిపుత్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ 25 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను ప్రభుత్వానికి అప్పగించారు కొన్ని అనువార్య కారణాలవల్ల క్వారి ఆగిపోయింది మళ్లీ ప్రభుత్వం అనుమతితో 98 వేల క్యూబిక్ మీటర్లు సొసైటీ ద్వారా 7. 8 లక్షల క్యూబిక్ మీటర్ల డిసిల్టింగ్ ద్వారా ఇసుకను తీసి ప్రభుత్వానికి భారీ ఆదాయం వచ్చే విధంగా కమిటీ ముందుకు వచ్చి ఆదివారం అడవిపుత్ర కమిటీ అధ్యక్షురాలు పొడెం ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో 12 మంది డైరెక్టర్లతో భూమి పూజ నిర్వహించారు.. ఇది ఇలా ఉండగా అదే పంచాయతీలో కొత్త కమిటీ ఏర్పాటు చేసి ఇసుక రీచ్ వచ్చిందంటూ డంపింగ్ చేస్తున్నారు ఇంతకు ఎవరికి ప్రభుత్వం నుండి అనుమతి పత్రాలు రాకుండానే ఇసుక డంపింగ్ చేయటంపై గ్రామాల్లో రేజింగ్ కాంట్రాక్టర్లు చిచ్చు పెడుతున్నారు

# సివి ఆనంద్ ఐపీస్ ను సత్కరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉస్మాన్ మహమ్మద్ ఖాన్

శేర్ లింగంపల్లి ఆదివారం మే 18 ( నిజం చెపుతాం న్యూస్ ) దుబాయ్ లో జరిగిన ప్రతిష్టాత్మక ప్రపంచ పోలీస్ సమ్మిట్ ( డబ్ల్యూ పిఎస్ )2025 లో మాదక ద్రవ్యాల నిరోధకంలో ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డీజీ సీవీ ఆనంద్ ఐపీస్ ను మర్యాదపూర్వకంగా కలిసి న కాంగ్రెస్ పార్టీ నాయకుడు టి పి సి సి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉస్మాన్ మహమ్మద్ ఖాన్ సత్కరించారు



# హిల్ కౌంటీ వెంచర్ పై చర్యలు తీసుకోవాలి..

**- .బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్**

జనగాం జిల్లా మే 18(నిజం చెపుతాం):కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని జిల్లా అధికారులు తక్షణమే హిల్ కౌంటీ వెంచర్ ను మూసివేయాలిబహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అని అన్నారు.లింగాలఘనపురం మండలం కళ్లెం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి దాదాపు 16 ఎకరాల భూమిని డీటీసీపీ మరియు రెరా అన్ని అనుమతులు ఉన్నాయని మార్కెటింగ్ చేస్తున్నారు. ఇట్టి విషయాన్నీ ముందుగా డీటీసీపీవో కి మరియు జిల్లా పంచాయితీ అధికారి కి ఏ అనుమతులు లేకుండా అమ్మకాలు హిల్ కౌంటీ వెంచర్ లో ప్లాట్ల అమ్మకాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.గ్రామ కార్యదర్శిని అడిగిన సందర్భంలో వారికి అన్ని అనుమతులు వచ్చాయని వారి స్థలంలో వారు అమ్మకాలు జరుపుకోవచ్చని చెప్పుతున్నారు. కాబట్టి రేరా అనుమతి లేనిది అమ్మకాలు జరపడం వల్లన వినియోగదారులు నష్టపోయే అవకాశం ఉందని చెప్పిన పట్టించుకోవడం లేదు.కావున రెరా



అధికారులు తక్షణమే స్పందించి రెరా అనుమతి రాకముందే అమ్మకాలు జరుపుతున్న హిల్ కౌంటీ వెంచర్ పై చర్యలు తీసుకొని, ఈ వెంచర్ పై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులను వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేస్తున్నాము.

# పెద్ద మాడ్గుల స్వయంభు శివాలయంలో చోరీ

మాడ్గుల మే 18 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి సమీపంలోని పెద్ద మాడ్గుల స్వయంభు శివాలయంలో గుర్తు తెలియని దుండగులు శివాలయంలోకి ప్రవేశించి రెండు హుండీలను ధ్వంసం చేసి అందులో ఉన్న నగదును,వెండి ఆభరణాలను దోచుకెళ్ళినట్లు పెద్ద మాడుల గ్రామస్తులు శివాలయ వ్యవస్థాపక అధ్యక్షులు సూదిని పద్మా రెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన అక్కడికి చేరుకొని ధ్వంసం అయిన రెండు హుండీలను పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ సర్పంచ్ సూదిని సునీత కొండల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అన్నేపాక (మిద్దె) రాములు,మసన విష్ణు,కళ్ళు భూపాల్ రెడ్డి,కళ్ళు ముత్యపురెడ్డి,ఇటికాల రవీందర్ రెడ్డి,బత్తుల శ్రీనివాస్ రెడ్డి,బత్తుల తిరుపతిరెడ్డి,రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, ఆర్ఎంపి డాక్టర్ అన్నేపాక విజయ్,తదితరులు పాల్గొన్నారు.



# కరెంట్ షాక్ నుంచి ప్రాణాలు కాపాడిన యువకుడికి సన్మానం

గండిపేట్, మే 18 (నిజం చెపుతాం): గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని బుడాగా జంగం బస్తీ వాసి కే. మాసయ్య (35) శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తగలడంతో అపస్మార స్థితిలోకి వెళ్లారు. ఈ ఘటనను గమనించిన జి. నీళ్లప్ప (25) వెంటనే స్పందించి, ప్రాథమిక వైద్య పద్ధతులైన సిపిఆర్ ను అందించి మాసయ్య ప్రాణాలను రక్షించారు. ఈ క్రమంలో నీళ్లప్ప ఈ సాహసానికి గుర్తింపుగా, గుడిమల్కాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీజ్జా దుర్గ ప్రసాద్ ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జి. సంతోష్ గౌడ్, లక్ష్మణ్, శేఖర్, కృష్ణ, గణేష్, నరేష్, వెంకటేష్



సన్మానించిన వారిలో ఉన్నారు. బస్తీ వాసులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలియజేశారు.

# జియాగూడ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు...

**- ఈనెల 20న సంతానం లేని వారికి గరుడ ప్రసాదం పంపిణీ...**

గండిపేట్, మే 18 (నిజం చెపుతాం): జియాగూడ లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఫౌండర్ ట్రస్ట్ ఎస్టీ చారి, ప్రధాన అర్చకులు శ్రీనివాస రంగనాథ చార్యులు తెలిపారు. శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శుక్రవారం నుంచి శ్రీ రంగనాథ స్వామి ప్రత్యేకమైన పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 28వ తేదీ వరకు కొనసాగుతాయని అందులో ముఖ్యంగా ఈనెల 20న గరుడ ప్రసాదం కూడా కొనసాగుతుందని తెలిపారు. సంతానం లేనివారు ఆలయంలోగరుడ ప్రసాదం తీసుకోవాలని వారు తెలిపారు. 20వ తేదీన ఉదయం 10 నుంచి 12 గంటల వరకు గరుడ ప్రసాదం కొనసాగుతుందని, సంతానం లేని వారు ఆలయంలో దంపతులు స్వామివారిని దర్శించుకుని గరుడ ప్రసాదం తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేషాచార్యులు, బద్రి చారి తో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.



# రోడ్డుపైన వ్యాపారాలు...





**- ఇబ్బంది పడుతున్న ఇచ్చోడ మండలం ప్రజలు**


నిజం చెపుతా%శీ% న్యూస్ 17ఇచ్చోడ మండల కేంద్రంలో వ్యాపారులు రోడ్డుపైన ఇష్టరీగా వ్యవహరిస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో ఉన్న ప్రధాన రోడ్డుపై మెల్ల మెల్లగా వ్యాపారాలు ప్రారంభించారు. దానికి తోడుగా టు వీలర్ వాహనాలు కొందరు ద్విచక్ర వాహనాలు నడిరోడ్డుపై పార్కింగ్ చేసి వెళు_న్నారు. మండల కేంద్రంలో ప్రధానమైన ఆర్. బి రోడ్ ఇంకా కొత్త నిర్మలంలో ఉంది. సోనాల , కిన్వేట్ వెళ్లే ఆర్టీసీ బస్సు ఇదే రోడ్డుపై నుండి వెళ్లడంతో బస్ డ్రైవర్లు ఎంతో ఇబ్బందిగా వాహనాలు నడపాల్సి వస్తుంది అన్నారు. ఎటువైపు నుండి వాహనాలు వస్తావో వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు, గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది మారిన నడిరోడ్డు పైన వ్యాపారులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# కోహ్లీ రికార్డు బద్దలు కొట్టిన కేఎల్ రాహుల్

టీ20 క్రికెట్ చరిత్రలో భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 8000 పరుగులు పూర్తి చేసిన భారతీయ ఆటగాడిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును రాహుల్ అధిగమించడం విశేషం.ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన కీలక ఐపీఎల్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున బరిలోకి దిగిన కేఎల్ రాహుల్ ఈ మైలురాయిని చేరుకున్నాడు.

# అమ్మ ఆకలి అనలేదు...

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ ఓల్డ్ హాఫీజ్ పెట్ మే 18 ఆదివారం( నిజం చెపుతాం న్యూస్ ) కొండాపూర్ డివిజన్ ఓల్డ్ హాఫీజ్ పెట్ నిరుపేద కుటుంబానికి చెందిన యాస్మిన్ బేగం ఫిరోజ్ దంపతుల మొదటి కూతురు అయినా ఖాతిజ తయ్యాబా కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో18/12/21 జన్మనిచ్చింది పుట్టిన తర్వాత సిజార్స్ రావడం వల్ల అప్పటికప్పుడు నీలోఫర్ హాస్పిటల్ కి పంపించడం జరిగింది అక్కడ మూడు రోజులు ట్రీట్మెంట్ చేసిన తర్వాత పాపకు బ్రెయిన్ డ్యామేజ్ అయిందని డాక్టర్స్ చెప్పారు. కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందని మేము ఉదయం హాస్పిటల్ కి వెళ్తే ఇప్పుడే డెలివరీ టైం కాలేదు రాత్రికి రండి అని చెప్పారు అప్పటికే నా భార్య అయిన యాస్మిన్ బేగం పురిటి నొప్పులతో బాధపడుతూ ఉంది చేసేదేమీ లేక మేము తిరిగి ఇంటికి వచ్చేసాము మళ్లీ సాయంత్రం ఐదు గంటలకు హాస్పిటల్ వెళ్ళాము దాదాపు 6 గంటల తర్వాత నార్మల్ డెలివరీ జరిగింది కానీ డెలివరీ చేసింది మాత్రం డాక్టర్ కాదు, హాస్పిటల్లో పనిచేసే ఆయమ్మ మరియు నర్సులు డాక్టర్ హాస్పిటల్లోనే ఉన్న పట్టించుకోలేదు దీనివల్లనే డెలివరీకి చాలా సమయం పట్టింది. ఇదే విషయంలో అప్పటి హెల్త్ మినిస్టర్ అయినా హరీష్ రావు వద్దకు వెళ్లాను జరిగిన విషయం మొత్తం ఆయనతో వివరించాము వారు మాకు ఎలాంటి న్యాయం చేయలేదు అలాగే ఆ డాక్టర్ పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు.మళ్లీ మమ్మల్ని నీలోఫర్ ఆసుపత్రికి వెళ్ళమని చెప్పారు అక్కడ ఈ పాపకు బ్రెయిన్ డ్యామేజ్ అయింది మావద్ద ట్రీట్మెంట్ లేదని కరాకండిగా చెప్పేశారు, మళ్లీ వారం రోజులు నీలోఫర్ ఆసుపత్రికి తిరిగిన ఎలాంటి ప్రయోజనం జరగలేదు చేసేదేమీ లేక మా వద్ద కొద్దిపాటి బంగారాన్ని అమ్మేసి పాపకు ట్రీట్మెంట్ ప్రైవేటు



V JAGADEESHWAR GOUD
MBA, LLB
Serilingampally
Assembly Constituency Incharge
Contested MLA
Greater Hyderabad Telangana

92463 76040
E-mail: jagadeeshwar.ghmc@gmail.com

Date : 07/02/2025

To
Chief Minister
Secretariat
Hyderabad

SUB: AMOUNT SANCTION FOR TREATMENT OF BRAIN DISEASE

Respected Sir/Madam

Khadija Tayyaba Patient parent of mohammed feroz he daughter was suffering Brain disease issue she admitted the hospital she treatment expenditure Rupees 15lakhs treatment was 3 section each section cost is 4.5 to 5 lakhs this treatment was not eligible for aarogya sri scheme he Suffering lot of financial issue he already more than 5 lakhs spend to his daughter no other source of Financial support he worked a journalist in Voice of truth News paper I request to sanction the Govt funding amount for his daughter treatment doctor was given time in one month period only so I kindly request to please sanction amount as soon as possible.

He attached hospital treatment acknowledgements

Patient Details:
Patient Name : Khadija Tayyaba
Patient Father : Mohammed Feroz
Occ : Journalist of Voice Of Truth New Paper
Cont : 7288964652

Thanking you

V JAGADEESHWAR GOUD MBA, LLB
ASSEMBLY CONTITUENCY INCHARGE
SERILINGAMPALLY

H.No. 2-69, Nallagandla Village, Serilingampally, R.R. Dist., Hyderabad



ఆసుపత్రిలో చేయించడం మొదలు పెట్టాము దాదాపుగా పది ఆసుపత్రుల్లో చూపించాము చివరిగా సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ లో మా పాపకు స్టెమ్ సెల్ థెరపీ ద్వారా చికిత్స అందిస్తే తను అందరి పిల్లల నార్మల్ జీవితం జీవించవచ్చని చెప్పారు అప్పటికే మేము పాప కోసం చాలావరకు అప్పులు కూడా చేశాము. ఇప్పుడు మా స్తోమత లేదు ఈ ట్రీట్మెంట్ కి వచ్చేసి ఐదు నుంచి ఏడు లక్షల వరకు ఖర్చువుతుందని డాక్టర్ చెప్పారు. ఇప్పుడు మా పాపకు నాలుగో సంవత్సరం నడుస్తుంది అమ్మ ఆకలి దాహం వేస్తుంది అని చెప్పలేదు అలాగే తను నడవలేదు కూర్చోలేదు పడుకోబెట్టి తినిపించాలి నీళ్లు కూడా అలాగే తాగించాలి తను ఉన్న స్థలం నుంచి పక్క కూడా పాకలేదు. వృత్తి రీత్యా నేను జర్నలిస్టుని నాకు సొంతంగా ఇల్లు లేదు కిరాయి ఇంట్లో ఉంటున్నాను ఉన్న కొద్దిపాటి బంగారాన్ని అమ్మి మాకు ఉన్న స్తోమత వరకు పాపకు ట్రీట్మెంట్ చేయించాము ఇప్పుడు అప్పులు తప్పితే ఇంకేమీ మావద్ద లేదు. ఇలాంటి సమయంలో పాపకు చికిత్స చేయించాలి అనుకుంటున్నాము మావద్ద పైసలు లేక పాపని చూస్తూ ఏడుస్తూ కుమిలిపోతూ మేము ఏమి చేయలేక పోతున్నాము. మా పాప బాధను చూసి ప్రతిరోజు నరకం అనుభవిస్తున్నాం కావున మా పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని కలిసి మా బాధ విన్నవించుకున్నాము వారు ఒక లెటర్ రాసి ఇచ్చారు అది తీసుకొని 07/02/2025 నాడు తెలంగాణ సెక్రటేరియట్ లో ఇచ్చి వచ్చాము ఆనాటి నుంచి ఈరోజు వరకు ఎలాంటి సహాయం అందలేదు ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా పాపకు ప్రభుత్వం తరఫున చికిత్స చేయించాలని చేతులు చాచి వేడుకుంటున్నాము మాపై దయ తలచి మా పాపకు సహాయం అందించాలని కోరుకుంటున్నాము

# బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం బ్యాగుల అందజేత

జన్నారం, మే18, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన సుల్వ వెంకట రాజం ఇటీవల అనారోగ్యం తో మరణించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకట రాజం కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకొని ఆదివారం పీ సీ ఆర్ ఫౌండెషన్ ఆధ్వర్యంలో వెంకట రాజం కుమారుడు రాజు కు 50 కేజీల బియ్యం బ్యాగులను ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్, భాస్కర్ గౌడ్, కుమార్, సత్తన్న, దాసు తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆడెపు సదానందం

**- డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 18(నిజం న్యూస్)2019 సంవత్సరం నుండి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులుగా, ఉపాధ్యక్షులుగా మినీ స్టేడియం వాకర్స్ కు సేవలను అందిస్తూన్న ఆడెపు సదానందం గారి సేవలను గుర్తించి వారిని నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నియమించిన వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ ఎలెక్ట్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ..ఈ సందర్భంగా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు 30 నిమిషాల నుండి 60 నిమిషాల వరకు ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయాలని దాని ద్వారా బిపి, షుగర్ అదుపులో ఉండి ఆరోగ్యంగా ఉంటారని, వేసవి కాలంలో ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని అలాగే వాకర్స్ ఎన్నో సేవలందిస్తున్న సదానందం గారు నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించడంలి జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట



వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్ పుల్లూరి స్వామి గౌడ్,బాల్నే జగన్ కోశాధికారి,సంకినేని కృష్ణ, కార్యవర్గ సభ్యులు,అహ్మద్ భాషా,రవిచంద్ర, పాలడుగుల రవి తదితరులు పాల్గొన్నారు...

# అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

**- ప్రాణ పాయ స్థితి నుండి కాపాడిన 108 ఈ ఎం టి కవిత, పైలట్ సంపత్**

కొత్తగూడ మండల రిపోర్టర్ మే 18(నిజం న్యూస్ )కొత్తగూడ మండల ఈశ్వరగూడెం గ్రామానికి చెందిన కుంజ రాములు అడవిలోకి తునికాకు సేకరణ కోసం వెల్లగా అక్కడ ఉన్న అడవి పంది అతనిని దాడి చేసి తీవ్ర రక్త శ్రావనికి గురించేసింది. అక్కడ ఉన్న వారు 108 కి సమాచారం అందించడంతో సిబ్బంది త్వరగా వచ్చి ఈ ఎం టి కవిత రక్త శ్రావం కాకుండా ప్రాథమిక చికిత్స అందించి దగ్గర లో ఉన్న హాస్పిటల్ కి పైలట్ సంపత్ చాక చక్యంగా వ్యవహారించి తరలించారు.ప్రాణ పాయ స్థితి నుండి కాపాడినందుకు 108 సిబ్బంది ని, హాస్పిటల్ సిబ్బంది, బంధువులు వారిని అభినందించారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మంగళపల్లి ఆశయ్య తల్లి లక్ష్మి పరమపదించగా పరామర్శించిన పార్టీ శ్రేణులు



తొర్రూరు మే 18(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో అంబేద్కర్ కాలనీలో గత కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించిన వార్త తెలుసుకున్న తొర్రూరు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళపల్లి ఆశయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగింది పరామర్శించిన వారిలోబిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు ,బిఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్టణ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జంపా నాగరాజు, బిఆర్ఎస్ ఆరో వార్డు అధ్యక్షులు రావిశెట్టి వెంకన్న ,పట్టణ ఉపాధ్యక్షులు రావిశెట్టి ఉపేందర్ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి రద్దు


**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**




మహబూబాబాద్ మే 18 టౌన్ రిపోర్టర్( నిజం చెప్తా న్యూస్ )ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు, రవాణా, సంబంధిత అంశాలపై జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉంటారు. కాబట్టి అధికారులందరూ అందుబాటులో ఉండకపోవడంతో రేపు అనగా 19న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ వినతులతో కలెక్టరేట్ కు రావొద్దని వెల్లడించారు.

## లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి 50 వేల రూపాయలు విరాళం...





బయ్యారం:మే. 18.(నిజం చెపుతాం)బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో కొలువైన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయా అభివృద్ధికి గంధంపల్లి గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు దేశిని రాంబాబు ఆలయ కమిటీ కి ఆదివారం 50వేల రూపాయలను విరాళంగా అందించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.అనంతరం కంబాలపల్లి గ్రామ దొర, పటేల్, గ్రామ పెద్దలు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు దేశిని రాంబాబు ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దొర మోకాళ్ళ భాస్కర్, పటేల్ చింత కృష్ణ, గ్రామ పెద్ద చీమల చంద్రయ్య, తాటి స్వామి, వాసం వెంకన్న,పోనక రామచంద్ర, సువర్ణపాక బుచ్చిరాములు, మెస్సు శ్రీను, చింత సుధాకర్, మోకాళ్ళ రవి, చీమల సుక్కమ్మ, పొనక పెంటమ్మ, మోకాళ్ళ సువర్ణ, వెంకటమ్మ, పద్మ, సమ్మక్క, గలిగే బుచ్చమ్మ, పద్మ, సుభద్ర, చింత ప్రమీల, గలిగే సరోజన, సువర్ణపాక నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నా మొక్క నా భాధ్యత....

**హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న.....**

వరంగల్ పాపద్మన్ బ్లస్ కన్వర్షన్ హాల్లో జరిగిన చిలుముల్ల సుధాకర్ భాగ్య గారి కుమార్తె హిమ బిందు. సంజు ల పెళ్లి వేడుకల్లో మనుకోట నుంచి వెళ్లి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి నూరు వరాల మొక్కలను ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ....... రాబోయే భావితరాల కోసం నా జీవితాన్ని అంకితం చేసి పూర్తి స్థాయిలో మొక్కలు నాటుకుంటు.దీనిలో భాగంగా మొక్కలు నాటలని సంకల్పంతో ఈ రోజు వరంగల్ కు వెళ్లి మొక్కలు ఇచ్చానని అన్నారు.ఈ కార్యక్రమంలో జక్కం ఫ్యామిలి.దాసు.ప్రవీణ్.మంజుల సుజాత. దైద స్రవంతి. అఖిల్.తరుణ్.వర్ష.దీప.పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా జిల్లా యంత్రాంగం

**- జిల్లా కలెక్టర్ నిరంతర సమీక్షలు, పర్యవేక్షణలతో కొనుగోళ్లలో గణనీయమైన వృద్ధి.**

**- జిల్లా స్థాయి అధికారులు, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్లతో నిరంతరం సమీక్షలు జరిపి సజావుగా కొనుగోలు జరిగేలా కలెక్టర్ ఆదేశాలు జారీ .**

**- రైతులు ఎటువంటి ప్రలోభాలకు గురికావొద్దు.**

**- అనవసర వదంతులు నమ్మవద్దు. జిల్లా పౌరసరఫరాల అధికారి, ప్రేమ్ కుమార్, డిఎం, సి ఎస్, కృష్ణవేణి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 18,( నిజం చెప్తా0 న్యూస్)జిల్లా యంత్రాంగమంతా రైతులకు అండగా ఉందని జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణిలి పేర్కొన్నారు.ఆదివారం, జిల్లాలోని తొర్రూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, డీఎం సీఎస్ కృష్ణవేణి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యాసంగి 2024-25 కాలానికి సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, గత రబీ సీజన్ తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ మూడింతల దిగుబడి పెరిగిందని, ఇప్పటివరకు జిల్లాలో 75 శాతం ధాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం సేకరణ, తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి 18 మండలాల తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందని, కానీ రైతులు కొంత మంది స్వార్థపరుల, వ్యక్తిగత రాజకీయాల వదంతులను నమ్మి ధర్నాలకు ఉపక్రమిస్తున్నారన్నారని, దీని వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదన్నారు.తొర్రూరు మండలం ఔతాపురం, తొర్రూరు, అమ్మాపురంలలో రైతులు ధర్నా చేపట్టారని, ఈ సెంటర్లో ప్రతి రోజు లారీలు పెట్టినప్పటికీ రైతులు అదనపు లారీలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా లారీలను కూడా ఎప్పటికప్పుడు సమకూరుస్తున్నామని తెలిపారు.ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచుల సమాచారం పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు జరగడం వల్ల రైతులకు వేగవంతంగా నగదు చెల్లింపులు చేస్తున్నామని, కేంద్రానికి వచ్చే ప్రతి గింజ కొనడం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలని కలెక్టర్ నిరంతరం సమీక్షలతో ఆదేశిస్తున్నారన్నారు.కాగా, ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 25889 మంది రైతుల నుంచి సన్న ధాన్యం లక్షా 7 వేలు మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 26475 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 173 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు.ఇదే సీజన్ లో గత ఏడు 2023-24 సంవత్సరంలో 33850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 2024-25సంవత్సరంలోఇప్పటివరకులి



చూసుకుంటే గణనీయంగా లక్షా 27 వేల 224 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. ఇంకా తేమ శాతం రాని ధాన్యం కేంద్రాల్లో ఉందని, వాటికి సంబంధించిన కొనుగోళ్ల ప్రక్రియ కూడా పూర్తయితే కొనుగోలులో మరింత వృద్ధి నమోదు అవుతుందని వెల్లడించారు. అధికార యంత్రాంగం ఈ దిశగా రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణంలో చోటు చేసుకునే మార్పులను తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్నామని, ధాన్యం కూడా ఎక్కడ తడవకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లాలో ఇంకా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, దానికి అనుగుణంగా 56 వేల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉందని, గోనె సంచులు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా అందుబాటులో ఉన్నాయని, కావున రైతులు ఎలాంటి చెందాల్సిన అవసరం లేదని, కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం, అక్రమాల గురించి మా దృష్టికి వచ్చిందని, అలాంటి కొనుగోలు కేంద్రాలను గుర్తించడం జరిగిందని, వాటి మీద దర్యాప్తు చేసి బాధ్యులపై ఖచ్చితంగా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం...

**- కోలాహలంగా మారిన శాంతి నికేతన్ పాఠశాల ప్రాంగణం**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మే 18 నిజం న్యూస్మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని శాంతి నికేతన్ ఉన్నత పాఠశాలలో 2004 - 2005 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనము ఆదివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. అదే సమయంలో పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు, వివిధ ప్రాంతాలలో వేర్వేరు వృత్తి, ఉద్యోగాల్లో స్థిరపడ్డ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అదే బ్యాచ్ లో మృతిచెందిన మిత్రులను స్మరించుకుంటూ రెండు నిముషాలు మౌనం పాటించారు. బాల్యం,స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో ఆలింగనాలు, గురువుల మందలింపులు తలుచుకొని ఒక్కసారిగా వయస్సు ను మరచిపోయి చిన్న పిల్లాల కేరింతలతో శాంతి నికేతన్ పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది.పాఠశాల ప్రాంగణంలో అడుగుపెడుతూనే హోదాలను మరిచిపోయి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.20 సంవత్సరాల క్రితం తీపి జ్ఞాపకాలు,మధురస్మృతులను నెమరువేసుకుంటూ కడుపుబ్బ నవ్వుకొని ఆనంద పడ్డారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపి సందడి చేశారు.అక్షరాలు నేర్పిన పాఠశాల పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. అనంతరం విద్యను బోధించిన గురువులు పాఠశాల కరస్పాండెంట్ రేపాల యాదయ్య,ప్రధానోపాధ్యాయులు మెంచు అశోక్ కుమార్, డైరెక్టర్ రాచకొండ రామచంద్రయ్య,ఉపాధ్యాయులు మోమిన్, బయ్య ఉపేందర్, మారం అనంత రాములు, పోతుల గోవర్ధన్,జీడి రమేష్ లను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులుశ్రవణ్,దిలీప్,మధు,శేఖర్,రామోజీ,అశోక్,స్వాతి,విజయ్,ప్రవీణ్,శ్రీను,చంద్రశేఖర్,శ్రీరామ్,నాగరాజు,అనిల్,ఠాగూర్,



బగ్గు,సాయి,రమేష్,నాగలక్ష్మి,జ్యోతి,నాగమణి,సైదమ్మ,శాంతి,మాధవి,విజయ,రవళి,అనిత,ఉమా,ఆనంద్, రవి,శంకర్,బిచ్చు, ఉస్మాన్,వెంకన్న,రాజేందర్,నవీన్,శ్రీను,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# సకల జనుల హితుడు సంజీవ్ నాయక్....







**-నిరుద్యోగుల పక్షాన పోరాటాలు చేసిన నాయకుడు...**

**-టీచర్లు,నిరుద్యోగుల సమస్యలపై,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం.**

**-నిరుద్యోగుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన చరిత్ర సంజీవ్ నాయక్ ది.**

**-నిరుద్యోగులకు నేనున్నా అంటున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు.**

**-భూక్యా సంజీవ్ నాయక్.**

బయ్యారం:మే. 18.(నిజం చెపుతాం)నిరుపేద కుటుంబంలో పుట్టి,నిరుపేదల బాధలను చూసిన వారి కన్నీళ్లు తుడుస్తూ జీవనం కొనసాగిస్తూ,తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఉద్యోగ జేఏసిలో కీలక పాత్ర పోషించిన సంజీవ్ నాయక్ జనం కోసం నేనున్నా అంటూ నేటికీ నిత్యం నిరుద్యోగులకు, ఉద్యోగులకు అండగా సేవలను అందిస్తూ, వారి సమస్యల పట్ల పోరాటాలు చేస్తున్నారు సంజీవ్ నాయక్.2014 సం,,లో తెలంగాణ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ లో విలీనమైనటువంటి ఏడు మండలాల్లో ఉన్న 1648 ఉద్యోగులను,అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్,విద్యా శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డితో మాట్లాడి ఆ ఉద్యోగులందరినీ స్వరాష్టానికి తెప్పించడంలో భూక్య సంజీవ నాయక్ ముఖ్యపాత్ర పోషించారు. అదేవిదంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012 సం,,లో కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన మెగా డిఎస్సీ ద్వారా ఉద్యోగాలకు సెలక్ట్ అయినా అభ్యర్థులకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 23 జిల్లాలలో 22 జిల్లాలలో ఉన్న ఉద్యోగార్దులకు జనవరి నెలలో నియామక పత్రాలు అందించారు. కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఏజెన్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ విషయంలో ఏర్పడ్డ సమస్యను అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తో,సెంట్రల్ మినిస్టర్ పోరిక బలరాం నాయక్ తో చర్చించి ఏజెన్సీ అభ్యర్థులకు రెండు నెలల్లోనే 275 మందికి నియామక పత్రాలు అందించేందుకు కృషి చేశారు.2012 సం,,లో ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి (భద్రాచలం) లో కూడా ఏజెన్సీ సర్టిఫికెట్ల విషయంలో ఐటీడీఏ ఉన్నతాధికారులతో మాట్లాడి ఏ సమస్య లేకుండా చేసి 375 మంది ఏజెన్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు సంజీవ నాయక్ కృషి చేశారు.2015 సం,,లోపిఆర్సి నందు ఏజెన్సీ ప్రాంతంలో ఉండబడినటువంటి ఉద్యోగులకు అడిషనల్ హెచ్ఆర్ఏ ను అందించేందుకు కృషి చేశారు.టిఆర్టి 2017 సం,,లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా మిగిలిపోయినటువంటి ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉండబడిన,ఎస్టీ వికలాంగుల అభ్యర్థులకు,అప్పటి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో,విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, సీనియర్ ఐఏఎస్ సందీప్ సుల్తానియాతో చర్చించి వికలాంగుల అభ్యర్థుల సమస్యకు పరిష్కారం చూపించి 151 మందికి ఉద్యోగాలు రావడం కోసం కృషి చేశారు.డీఎస్సీ 2008 లో టిటిసి,బిఈడి 70:30 లో నష్టపోయినటువంటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉండబడిన 64 మంది ఏజెన్సీ అభ్యర్థులకు అప్పటి ప్రభుత్వ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తో మాట్లాడి నియామక పత్రాలు అందించడంలో ప్రముఖ భూమిక పోషించారు.సంజీవ్ నాయక్ కృషి వల్ల లబ్ధి పొంది ఉద్యోగాలు చేస్తున్న బాలకృష్ణ చౌహాన్,భూక్య బాబూలాల్, నునావత్ బిక్షం, హీరాలాల్, మోతిలాల్ ఉద్యోగ అభ్యర్థులు మాట్లాడుతు నిరుద్యోగులు,ఉద్యోగార్థుల కోసం కృషి చేస్తున్న సంజీవ్ నాయక్ లాంటి నాయకులు ప్రస్తుత సమాజంలో అరుదుగా ఉంటారనీ వారు తెలిపారు.

# సాయి ఫైనాన్స్ బాధితులకు అండగా ఎమ్మెల్యే..

**- పేదల సొమ్మును కాజేసిన వారిపై కఠిన చర్యలు**
**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 18 (నిజం చెపుతాం)రేవల్లి మండల కేంద్రానికి చెందిన సాయి ఫైనాన్స్ బాధితులకు తాను అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాధితులకు భరోసా కల్పించారు.ఆదివారం రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో 32 బాధితులు ఎమ్మెల్యే ని కలిసి సమస్యను వివరించారు.32మందికి సంబంధించి 1కోటి 32 లక్షల రూపాయలను మోసం చేశారని ఉపవాసం ఉంటూ కడుపు మార్చుకొని కూడబెట్టుకున్న సొమ్మును ఫైనాన్సు పేరా నమ్మించి మోసం చేశారని తమను ఆదుకోవాలని బాధితులు వాపోయారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే.ఫైనాన్సర్ నుండి మీకు తిరిగి మీ డబ్బులను మీకు అప్పజెప్పేంత వరకు తాను అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.నిరుపేదలను మోసం చేసిన వ్యక్తులు ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో బాధితులు కుర్వ పర్వతాలు, కాళ్ల లక్ష్మయ్య,నూకం బొందయ్య, కుర్వ మల్లేష్, పబ్బతి మల్లేష్, బాలచంద్రయ్య, కాళ్ల సాయమ్మ, కాళ్ళ శివుడు, గోపాల బుడ్డయ్య, బైని కుర్మయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ..



ఏదుల మండలం రిపోర్టర్ 18 (నిజం చెపుతాం) నేడు ఏదుల మండల కేంద్రంలో బోనాల పండుగ సందర్భంగా భక్తులందరూ బోనాలతో ఇంటింటా బోనాలతో హంగ రంగ వైభవంతో ఏదుల ఎర్రగట్టు ఒంటి స్తంభం సరస్వతి టెంపుల్ అమ్మవారికి నైవిద్యం సమర్పించడం జరిగినది. అఖండ భజన బృందంతో బొడ్డములతో కోలాటంలతో పెద్ద ఎత్తున అమ్మవారి పెద్ద ఎత్తున అమ్మవారి బోనాలు పెద్ద ఎత్తున కార్యక్రమం జరిగినది.మండల కేంద్రం లో ఒంటి స్తంభ మేడ పై శ్రీ సరస్వతి దేవి అమ్మ వారి బోనాలు ఘనంగా జరిగాయి.

# భూ కబ్జాల నిరంజన్ రెడ్డి...

- భూ కబ్జాదారుడిని సమర్థిస్తారా సస్పెండ్ చేస్తారా
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై కెసిఆర్,కేటీఆర్, లు వెంటనే చర్యలు తీసుకోవాలి
- భూ కబ్జాలు నిజమేనని నిరూపించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి
- విలేకరుల సమావేశంలో కబ్జాలకు సంబంధించిన ఆధారాలను వెల్లడించిన ఎమ్మెల్యే
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 18 (నిజం చెపుతాం) భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా,మనోపాడు మండలం,చందూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బినామీల పేర్ల పై పై సర్వే నెంబర్ 57 లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూ ఖబ్జా నిజమేనని నిర్ధారణ కావడం తో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసు లు జారీ చేశారని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల కు ముందు సేవ్ వనపర్తి-చేంజ్ వనపర్తి నినాదం తో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు.తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు




నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు ఎప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తి పై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం కు 22 2400 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి చుక్క నీరు అందలేదని విమర్శించారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి 2700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు.పదహారు నెలల తన పాలనలో వనపర్తి నియోజకవర్గానికి 1000 కోట్ల విలువ గల అభివృద్ధి పనుల లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించానని గుర్తు చేశారు.భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు 12 లక్షల కోట్ల రూపాయలతో చెరువుల పునరుద్ధరణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నివేదికలను సిద్ధం చేస్తున్నామన్నారు.సీజన్లో రికార్డు స్థాయిలో 3 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణ రైతులపై మొసలి కన్నీరు చూపుతున్నారని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వం హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు 700 కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు.వరి ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొంటామని అన్నదాతలు ఎవరు అధైర్య పడగలను ఆయన సూచించారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా జెల్ గిరి వికాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 18 (నిజం చెపుతాం)చెంచు,లంబాడా,గిరిజన తెగల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ.12100 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా జెల్ గిరి వికాస్" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రేపు (19/05/25) సోమవారం రోజున ఉదయం 11 గంటలకు అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ లో ప్రారంభించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.కావున ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని గిరిజన, లంబాడ సోదరులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదని రెడ్డి, పిసిసి, సభ్యులు శంకర్ ప్రసాద్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, ఎన్ ఎస్ యు ఐ,సంఘం నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి

# ఈనెల 22 నుండి హనుమజ్జయంతి మహోత్సవాలు



మచిలీపట్నం, మే 18,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నం సుల్తాన్ నగరంలో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో ఈ నెల 23నుండి హనుమత్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్యిర్వహణాధికారి కే.వి.గోపాల రావు తెలిపారు.ఈ నెల 22 రెండు నుండి 31వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని అన్నారు.అందులో భాగంగా 22న స్వామివారికి ప్రత్యేక పూజలు,తమల పాకు అర్చన,సాయంత్రం స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.అలాగే ఈ నెల 31న భక్తులకు అన్న సమారాధన వుంటుందని అన్నారు.అదేవిధంగా ప్రతిరోజూ భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణము ఉం టుందనీ,వీటితోపాటు, ప్రతి రోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయని చెప్పారు.కావున భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# పెద్దింటమ్మ అమ్మవారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలతో, రాష్ట్ర ప్రజలపై కూడా మెండుగా ఉండాలి... తాండ్ర సాంబశివరావు



బాపట్ల (నిజం చెపుతాం )బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం లోని తన సొంత గ్రామమైన నల్లమోతు వారి పాలెం లో జరుగుతున్న గ్రామ దేవత పెద్దింటమ్మ అమ్మవారి కొలుపులు సందర్భంగా మొక్కుబడులు తీర్చుకొని ఆ అమ్మవారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపైన అదేవిధంగా రాష్ట్ర ప్రజలపైనా మెండుగా ఉండాలని పూజలు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ కార్యక్రమంలో తాండ్రతోపాటు గ్రామస్తులు పలువురు మాజీ సైనికులు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు

# హామీలు తుంగలో తొక్కి గొప్పలా? సిగ్గు సిగ్గు

**- మోసపూరిత వాగ్దానాలతో మహిళలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం -జమ్మలమడక నాగమణి**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు)మే 18 :సూపర్ సిక్స్ అంటూ సాధ్యం కానీ పథకాలను ఎజెండాలో చేర్చి సూపర్ మోసాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పథకాలను అమలు చేయలేక చేతులెత్తేసిందని రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. ఆడబిడ్డల భవిష్యనిధి, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలను ఇచ్చి మహిళలను ఉద్ధరిస్తానని గొప్పలు చెప్పిన చంద్రబాబు ఎప్పటిలాగే తనకు అలవాటైన మోసాలతో మహిళలను మరొక్కసారి మోసం చేశారని అన్నారు. అధికారం చేపట్టి ఏడాదికాలం గడుస్తున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయకపోగా కర్నూలు లో జరిగిన సభలో ఇప్పటికే మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించారని కర్నూలు సభలో చంద్రబాబు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. మహిళలలో పేదరికం తనకు కనిపిస్తే 2029 లో పథకాలు అమలు చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆమె అన్నారు. ఎన్నికల ముందు మహిళలలో కనిపించిన పేదరికం అధికారం చేపట్టాక చంద్రబాబు కళ్ళకు కనిపించడం లేదని దీనిని బట్టి చూస్తే ముఖ్యమంత్రి తనకు నచ్చిన కొంతమంది అభివృద్ధి చెందిన ముఖ్యులకే ముఖ్యమంత్రి కానీ పేదలైన వారికి పేదలైన మహిళలకు ముఖ్యమంత్రి కాదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా నేరుగా వాళ్ళ అకౌంట్లోకి డబ్బులు జమ చేసే వారని దీంతో మహిళలు ఆర్థికంగా బలపడి అభివృద్ధి చెందేవారని తెలిపారు. అయితే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు అన్ని విధాల ఆదుకుంటానంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబు ఏడాది పాలన గడుస్తున్న ఏ ఒక్క పథకాన్ని మహిళలకు అందజేయలేదని ఆమె వాపోయారు. ఇలా ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ ఒక్కొక్కటి నిర్వీర్యం చేస్తూ మహిళలను మరొకసారి చంద్రబాబు మోసం చేశారని అన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వ పాలనను గమనిస్తున్నారని ఇప్పటికే కూటమి పాలనపై వ్యతిరేకతతో ఉన్నారని ఆమె అన్నారు. మహిళలను మోసం చేసిన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం మనజాలదని త్వరలోనే ప్రభుత్వంపై ప్రభుత్వం ఇచ్చిన బూటకపు హామీలపై మహిళలు తిరగబడే రోజు వస్తుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 1,61 వేల కోట్లు అప్పు చేసిందని ఆ ధనాన్ని ఏమి చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మద్యం కుంభకోణంతో ప్రజలు విస్తు పోయారు

**- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం, మే 18,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలోనే అత్యంత పాశవిక మైన మద్యం కుంభకోణం గత వైసిపి ప్రభుత్వంలో జరిగిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు.మచిలీపట్నం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అన్ని కుంభకోణాల మయమే నని విమర్శించారు.నాసిరకం మద్యాన్ని ప్రజలకు అంట గట్టి,అక్రమంగా వేల కోట్లు సంపాదించారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో అక్రమంగా బెల్ట్ షాపులను ప్రోత్సహించిన ఘనత నిస్సందేహంగా వైసిపి ప్రభుత్వానిదేనని దుయ్యబట్టారు.అటువంటి చరిత్ర కలిగిన వైసిపి పార్టీ నాయకులు బెల్ట్ షాపులు గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.తన నివాసం దగ్గరలో అక్రమంగా బెల్ట్ షాపు వుందనీ మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించటం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు.ఎక్కడ బెల్టు షాపు వుందో చూపించాలని సవాల్ చేశారు.అసలు బెల్టు షాపులను ప్రోత్సహించిన ఘనత వైసిపి నాయకులుదే కదా అని ఎద్దేవా చేశారు.పేదల బియ్యాన్ని అడ్డగోలుగా బుక్కేసిన పేర్ని నాని ,అవినీతి గురించి మాట్లాడటం గురవింద గింజ సామెతను గుర్తుకు తెస్తోందని అన్నారు.ఇకపోతే గాలి జనార్ధన్ రెడ్డి అరెస్టుతో వైసిపి నాయకుల్లో గుబులు రెపుతోందని అన్నారు.ఓబులాపురం గనుల కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాలి జనార్ధన రెడ్డిపై విమర్శలు చేస్తే ,ఆనాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఖండించారని గుర్తు చేశారు.చివరకు అవినీతి రుజువు కావటం,గాలి జనార్ధన రెడ్డికి శిక్షపడటం జరిగిందని అన్నారు.వైసిపి పాలనలో జరిగిన అవినీతినీ కూడా ఒక్కొక్కటిగా బయటకు లాగుతున్నామని, దీనితో మాజీముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డికి గుండెల్లో గుబులు రేపు తొందని చెప్పారు.దేశంలోనే జవాబుదారీ కలిగిన రాజకీయ పార్టీ తెలుగుదేశం అని తెలిపారు.సంస్థాగతంగా క్షేత్ర స్థాయిలోనే నాయకత్వాన్ని ఎన్నుకునే పార్టీ టిడిపి అని కొనియాడారు.అధినాయకుడు మాత్రమే వన్ మాన్ ఆర్మీ కలిగిన వై.సి.పి నాయకులు టిడిపిని విమర్శించే అర్హత లేదని విమర్శించారు.కూటమి ప్రభుత్వం మొదటి నుండి పారదర్శకంగా పరిపాలన సాగిస్తోందని,ఇకముందు కూడా అదే విధంగా సాగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ ఉద్ధృతంగా కరోనా వ్యాప్తి... కొత్త వ్యాక్సిన్ కు అమెరికా గ్రీన్ సిగ్నల్

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో, ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్ వంటి ఆసియా దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గత కొన్ని వారాలుగా ఇన్ఫెక్షన్ల సంఖ్య గణనీయంగా పెరగడమే కాకుండా, ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య కూడా అధికమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, ఈ నగరాల్లో కోవిడ్ కేసులు, ఆసుపత్రి చేరికలు, మరణాలు కూడా పెరుగుతున్నట్లు తెలుస్తోంది.వ్యాక్సిన్ల ద్వారా లభించిన రోగనిరోధక శక్తి క్రమంగా తగ్గడం, %ఙా.8.1, శఖీజ% వంటి కొత్త వేరియంట్ల వ్యాప్తి దీనికి కారణంగా నిపుణులు భావిస్తున్నారు. దీంతో ప్రజలు ముందుజాగ్రత్తగా కరోనా బూస్టర్ డోసు తీసుకోవాలని, ఫ్లూ మాదిరిగానే కోవిడ్ వ్యాక్సిన్‌ను కూడా పరిగణించాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో, పెరుగుతున్న ముప్పును దృష్టిలో ఉంచుకుని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (%ఖీణూ%) నోవావాక్స్ సంస్థ అభివృద్ధి చేసిన కొత్త వ్యాక్సిన్‌కు ఆమోదం తెలిపింది.అమెరికాకు చెందిన అంటువ్యాధుల నిపుణుడు డాక్టర్ మార్క్ ఈ రూప్ ప్రకారం, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎల్‌పీ.8.1 వేరియంట్ కారణంగా కేసులు అధికమవుతున్నాయి. నమోదవుతున్న కేసుల్లో సుమారు 70% ఈ వేరియంట్ వల్లేనని, మరో 9% కేసులకు ఎక్స్ఎఫ్‌సీ వేరియంట్ కారణమని ఆయన తెలిపారు. ఒమిక్రాన్ అసలు వేరియంట్ స్థానంలో దాని ఉప వేరియంట్లు వ్యాప్తిలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కొత్త వేరియంట్లు తీవ్ర ప్రాణాంతకమైనవి కానప్పటికీ, తగ్గిన రోగనిరోధక శక్తి వల్ల సులభంగా వ్యాప్తి చెందుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఏప్రిల్ నుంచి ఎల్‌పీ.8.1 వేరియంట్ యూకే, ఆస్ట్రేలియా సహా అనేక దేశాల్లో ప్రభావం చూపుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) జనవరిలోనే ఎల్‌పీ.8.1ను 'అండర్ మానిటరింగ్ వేరియంట్'గా గుర్తించింది. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కాల్పుల విరమణకు ఎక్స్ పైరీ డేట్ ఏమీలేదన్న భారత సైన్యం

భారత, పాకిస్థాన్ దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)ల మధ్య ప్రస్తుతం ఎలాంటి చర్చలు ఖరారు కాలేదని భారత సైన్యం ఆదివారం స్పష్టం చేసింది. సరిహద్దుల్లో ఘర్షణలు నిలిపివేయాలని మే 12న ఇరుదేశాల డీజీఎంవోల మధ్య జరిగిన చర్చల్లో తీసుకున్న నిర్ణయానికి ఎలాంటి ఎక్స్ పైరీ డేట్ (తుది గడువు) లేదని కూడా సైన్యం తేల్చి చెప్పింది. ఆ ఒప్పందం యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం మే 18తో ముగిసిపోనుందంటూ కొన్ని మీడియా మాధ్యమాల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో ఈ వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది."ఈరోజు డీజీఎంవోల మధ్య ఎలాంటి చర్చలు జరగడం లేదు. మే 12న డీజీఎంవోల మధ్య జరిగిన చర్చల్లో అంగీకరించిన విధంగా ఘర్షణల నిలిపివేత కొనసాగింపునకు సంబంధించి ఎలాంటి గడువు తేదీ లేదు" అని భారత ఆర్మీకి చెందిన ఒక అధికారి వెల్లడించారు.మే 12న జరిగిన చర్చల్లో, ఇరు పక్షాలు కాల్పులు జరపకూడదని, ఎలాంటి దూకుడు చర్యలకు పాల్పడకూడదనే నిబద్ధతను కొనసాగించాలని అంగీకరించాయి. సరిహద్దులు, ఫార్వర్డ్ ఏరియాల్లో బలగాలను తక్షణమే తగ్గించుకోవడానికి కూడా రెండు దేశాలు సమ్మతించాయి.మే 10న పాకిస్థాన్ డీజీఎంవో, భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్‌కు ఫోన్ చేసి, ఘర్షణలు నిలిపివేయాలని సూచించిన తర్వాతే ఈ కాల్పుల విరమణ, సైనిక చర్యల నిలిపివేత ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మే 11న జరిగిన ఒక సంయుక్త మీడియా సమావేశంలో ప్రస్తావించారు. తమ మధ్య జరిగిన సంభాషణలో పాకిస్థాన్ ఆర్మీ అధికారి "మనం ఘర్షణలు ఆపేద్దాం" అని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు.గత నెలలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద సంబంధిత స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే డీజీఎంవోల మధ్య చర్చలు, కాల్పుల విరమణ ఒప్పందం జరిగాయి.

# తెలంగాణను ఈ విధంగా నెంబర్ వన్ చేయాలని చూస్తున్నారా?: హరీశ్ రావు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యం ధరలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. బీర్లను, బార్లను నమ్ముకుని, మద్యం అమ్మకాల ద్వారా ఖజానా నింపుకోవడమే 'మార్పు' అని ప్రస్తుత ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలి, కేవలం ఎక్సైజ్ ఆదాయం పెంచుకోవడంపైనే దృష్టి సారించిందని, "ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' అంటే ఇదేనా?" అంటూ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను అటకెక్కించి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. "గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై మద్యం విషయంలో నానా రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అధికారంలోకి రాగానే బీర్ల ధరలు 15% పెంచారు. త్వరలో మద్యం ధరలు కూడా పెంచి, పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడానికి సిద్ధమయ్యారు. ఇదేనా మీరు తెస్తామన్న మార్పు?" అని హరీశ్ రావు నిలదీశారు.ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'లో ఎక్సైజ్ విధానాన్ని పునఃసమీక్షించి, సవరణలు చేస్తామని, బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను ఆయన గుర్తుచేశారు. "ఎక్సైజ్ విధానాన్ని సమీక్షించడం అంటే ధరలు ఇష్టానుసారం పెంచడమేనా ముఖ్యమంత్రి గారూ? బెల్ట్ షాపులు రద్దు చేయకపోగా, కొత్తగా మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు తెరలేపడం దేనికి సంకేతం?" అని ప్రశ్నించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవాస్తవాలు ప్రచారం చేసి, ఇప్పుడు ఆ లోటును మద్యం ద్వారా పూడ్చుకోవాలని చూడటం సిగ్గుచేటని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రాన్ని 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చి, మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో తెలంగాణను నంబర్ వన్ చేయాలని చూస్తున్నారా? అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 100కు పైగా మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారన్న వార్తలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది యువత భవిష్యత్తును నాశనం చేయడమేనని, ఇంతకంటే దిగజారుడు పాలన ఉండదని అన్నారు.

# భారత్ కు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది... పాకిస్థాన్ లో కాల్చివేత

భారత్‌లో అనేక ఉగ్రదాడులకు ప్రణాళిక రచించి, వాటిని అమలుపరచడంలో కీలకపాత్ర పోషించిన లష్కరే తోయిబా (ఎల్ఈటీ) సీనియర్ ఉగ్రవాది రజావుల్లా నిజామనీ అలియాస్ అబు సైఫుల్లా పాకిస్థాన్‌లో హతమయ్యాడు. భారత్‌కు మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న సైఫుల్లాను, పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో కొందరు గుర్తుతెలియని సాయుధులు కాల్చి చంపారు. ఈ ఘటన పాకిస్థాన్ ఉగ్రవాదులకు అభయారణ్యంగా మారిందన్న వాదనలకు బలం చేకూరుస్తోంది. అదే సమయంలో అక్కడి ప్రభుత్వ భద్రత ఉన్నప్పటికీ ఇలాంటి హత్యలు జరగడం పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.వివరాల్లోకి వెళితే, పాకిస్థాన్ ప్రభుత్వ వర్గాల నుంచి పరోక్షంగా భద్రత పొందుతున్నట్లు భావిస్తున్న అబు సైఫుల్లా, ఆదివారం మధ్యాహ్నం సింధ్ ప్రావిన్స్‌లోని మట్లీ పట్టణంలో ఉన్న తన నివాసం నుంచి బయటకు వచ్చాడు. సమీపంలోని ఓ కూడలి వద్దకు చేరుకున్న సమయంలో, గుర్తుతెలియని వ్యక్తులు అతడిని లక్ష్యంగా చేసుకుని ఒక్కసారిగా కాల్పులకు తెగబడి హతమార్చినట్లు తెలుస్తోంది. ఈ దాడి పక్కా ప్రణాళికతో జరిగినట్లు ఘటనా స్థలంలోని ఆధారాలు సూచిస్తున్నాయి.భారత్‌లో జరిగిన పలు భారీ ఉగ్రదాడుల్లో అబు సైఫుల్లా కీలక సూత్రధారిగా వ్యవహరించాడు. ముఖ్యంగా, 2006లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ప్రధాన కార్యాలయంపై జరిగిన ఉగ్రదాడికి ఇతడే ప్రధాన కుట్రదారు అని భారత దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ దాడి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అంతేకాకుండా, 2001లో ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లో సీఆర్పీఎఫ్ క్యాంపుపై జరిగిన దాడి, 2005లో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ)పై జరిగిన ఉగ్రదాడి ఘటనల్లోనూ సైఫుల్లా ప్రమేయం ఉన్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ముందువరుసలో ఉన్న సైఫుల్లా, పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతూ, అక్కడి నుంచి భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు నిధులు సమకూర్చడం, యువతను ఉగ్రవాదం వైపు మళ్లించడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు భారత నిఘా వర్గాలు చాలాకాలంగా ఆరోపిస్తున్నాయి. ఇతని మరణం, పాకిస్థాన్ గడ్డపై ఉగ్రవాదులకు రక్షణ కల్పిస్తున్నారన్న భారత్ వాదనకు ఈ ఘటన మరింత బలాన్ని చేకూర్చింది. సైఫుల్లా హతం కావడం లష్కరే తయ్యిబా సంస్థకు పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

# ఆధునిక ఆయుధాల సమీకరణే ప్రధాన లక్ష్యం

ఈ ఆరో విడత అధికారాల కింద, సాయుధ దళాలు సాధారణంగా అనుసరించే సుదీర్ఘమైన సేకరణ ప్రక్రియలకు బదులుగా, వేగవంతమైన పద్ధతిలో ఒక్కొక్కటి రూ.300 కోట్ల విలువైన బహుళ ఒప్పందాలను ఖరారు చేసుకోవచ్చు. ఈ కొనుగోళ్లను మూలధన, రెవెన్యూ పద్దుల కింద చేపట్టే వెసులుబాటు కల్పించారు. "ఒప్పందాలను 40 రోజుల్లోగా ఖరారు చేయాల్సి ఉంటుంది, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి కావాలి. ఈ అధికారాలను త్రివిధ దళాల వైస్ చీఫ్‌లు వినియోగిస్తారు" అని ఓ అధికారి తెలిపారు. ఈ అత్యవసర అధికారాలతో క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, నిఘా మరియు కచ్చితత్వంతో దాడులు చేయగల మందుగుండు సామగ్రి, కమికాజే డ్రోన్లు, డ్రోన్ వ్యతిరేక వ్యవస్థలు వంటి అధునాతన ఆయుధాలను, ఇతర మందుగుండు సామాగ్రిని సాయుధ దళాలు వేగంగా సమకూర్చుకోనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన మొత్తం రక్షణ బడ్జెట్‌లో మూలధన, రెవెన్యూ సేకరణలపై ఒక్కొక్కదానిపై 15% పరిమితి ఉంటుందని తెలుస్తోంది. ఇటీవల పాక్ తో ఘర్షణల సమయంలో భారత వైమానిక దళ విమానాలు కచ్చితమైన దాడుల కోసం రష్యాతో కలిసి భారత్‌లో ఉత్పత్తి చేస్తున్న బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, ఇజ్రాయెల్ తయారీ ఎయిర్-టు-గ్రౌండ్ క్రిస్టల్ మేజ్-2, రాంపేజ్ క్షిపణులు, స్పైస్-2000 ప్రెసిషన్ గైడెడ్ బాంబులు, ఫ్రెంచ్ తయారీ స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ఎయిర్-టు-గ్రౌండ్ ప్రెసిషన్ గైడెడ్ మందుగుండు సామగ్రిని ఉపయోగించాయి. అలాగే, ఇజ్రాయెల్ తయారీ హారోప్, హార్పీ కమికాజే డ్రోన్లను కూడా ఐఏఎఫ్ ప్రయోగించింది. ఇదే రీతిలో, ఆర్మీ విభాగాలు స్కైస్ట్రైకర్ వంటి లాంచింగ్ మందుగుండు సామగ్రితో పాటు, ఎక్సాలిబర్ వంటి 'స్మార్ట్' ఎక్స్‌టెండెడ్ రేంజ్ ఆర్టిలరీ షెల్స్‌ను నిర్దిష్ట లక్ష్యాలపై ప్రయోగించాయి. బహుళస్థాయి గగనతల రక్షణ వ్యవస్థలో భాగంగా, ఇజ్రాయెల్‌తో కలిసి అభివృద్ధి చేసిన బరాక్-8 మధ్యశ్రేణి ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు, స్వదేశీ ఆకాశ్ క్షిపణులతో సహా అనేక రకాల ఆయుధాలను సాయుధ దళాలు వినియోగించాయని సమాచారం.

# హైదరాబాద్ గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదంపై రాహుల్ గాంధీ స్పందన...

హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్ ప్రాంతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది గాయపడటం పట్ల వారు ప్రగాఢ విచారం తెలిపారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణలోని హైదరాబాద్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో పలువురు మరణించడం, అనేక మంది గాయపడటం అత్యంత బాధాకరమని రాహుల్ గాంధీ సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. "ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని తన సందేశంలో తెలిపారు.మల్లికార్జున ఖర్గే కూడా ఈ అగ్నిప్రమాదంపై స్పందించారు. ఆయన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. "హైదరాబాద్‌లోని చార్మినార్ ప్రాంతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో అనేక అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ దుఃఖ సమయంలో బాధితుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి" అని ఖర్గే 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు.ముఖ్యమంత్రితో మాట్లాడిన అనంతరం, ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయక చర్యలు తీసుకుంటుందని, బాధితులకు తక్షణమే తగిన పరిహారం అందిస్తుందని తనకు భరోసా లభించిందని ఖర్గే తెలిపారు. "కాంగ్రెస్ కార్యకర్తలు బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, వారికి సాధ్యమైనంత సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కష్టకాలంలో మనమందరం కలిసి బాధితులకు అండగా నిలబడదాం" అని ఆయన పిలుపునిచ్చారు.

# గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి

హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ దగ్గర గుల్జార్‌హౌస్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు.ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలని కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ అగ్నిప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ప్రమాద బాధితులకు తమ పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇప్పటికే తమ పార్టీ బృందం ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపడుతోందని కేటీఆర్ తెలిపారు.గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గూఢచారి యూట్యూబర్ కు సంబంధించి మరో వీడియో వెలుగులోకి!

## హర్యానాలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్
## పాకిస్థాన్ ఐఎస్ఐ ఏజెంట్‌గా ఆరోపణలు
## భారత సైనిక రహస్యాలు పాక్‌కు చేరవేత

రెండేళ్ల క్రితం సికింద్రాబాద్ వందే భారత్ రైలు ప్రారంభోత్సవంలో హంగామాదేశ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నారన్న సంచలన ఆరోపణలతో హర్యానాలో జ్యోతి మల్హోత్రా అనే యూట్యూబర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆశ్చర్యకరంగా, ఈమె రెండేళ్ల క్రితం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన వందే భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలకలం సృష్టించిన మహిళే కావడం గమనార్హం. హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా అనే మహిళ యూట్యూబర్‌గా కొనసాగుతూనే, పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ (ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్)కు ఏజెంట్‌గా పనిచేస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. భారత సైనిక దళాలకు చెందిన అత్యంత రహస్యమైన సమాచారాన్ని ఈమె పాకిస్థాన్‌కు చేరవేస్తున్నట్లు నిర్ధారణ కావడంతో హర్యానా పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈమెతో పాటు ఈ వ్యవహారంలో ప్రమేయమున్న మరో ఆరుగురిని కూడా అరెస్టు చేసినట్లు సమాచారం. జ్యోతి ట్రావెల్ వీసాపై పాకిస్థాన్‌లో కూడా పర్యటించినట్లు దర్యాప్తులో తేలింది.సికింద్రాబాద్ ఘటనతో లింక్?సుమారు రెండేళ్ల క్రితం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన వందే భారత్ రైలు ప్రారంభోత్సవ వేడుకల్లో జ్యోతి మల్హోత్రా హంగామా చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ కార్యక్రమానికి కిషన్ రెడ్డి, బండి సంజయ్, నాటి తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరయ్యారు. ఆ సమయంలో జ్యోతి అక్కడ కలకలం



సృష్టించడంతో భద్రతా సిబ్బంది ఆమెను అదుపులోకి తీసుకుని పంపించివేసినట్టు తెలుస్తోంది.తాజాగా, పాకిస్థాన్ ఐఎస్ఐ ఏజెంట్‌గా పట్టుబడటంతో, అప్పటి ఆమె ప్రవర్తన వెనుక ఏదైనా కుట్రకోణం ఉందా అనే కోణంలో కూడా అధికారులు దర్యాప్తు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం జ్యోతి అరెస్టుతో పాటు, ఆమె నెట్‌వర్క్, గతంలో ఆమె కార్యకలాపాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన దేశ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో జాతీయ దర్యాప్తు సంస్థలు కూడా రంగంలోకి దిగే అవకాశాలున్నాయి.కాగా, కొన్ని నెలల కిందటే ఆమె పహల్గామ్ ను సందర్శించినట్టు వార్తలు వస్తున్నాయి. అందుకు సంబంధించిన కొన్ని ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. దాంతో, పహల్గామ్ ఉగ్రదాడికి ఆమెకు లింక్ ఏమైనా ఉందా అని సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని సినిమా ఎగ్జిబిటర్లు సంచలన నిర్ణయం తీసుకున్నారు. జూన్ 1వ తేదీ నుంచి థియేటర్లను నిరవధికంగా మూసివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రస్తుతమున్న అద్దె (రెంటల్) పద్ధతిలో థియేటర్లను నడపడం తమకు సాధ్యం కావడం లేదని, కేవలం సినిమా వసూళ్లలో వాటా (పర్సంటేజీ) పద్ధతిని అమలు చేస్తేనే థియేటర్లను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ రోజు (ఆదివారం) హైదరాబాద్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో తెలుగు రాష్ట్రాల ఎగ్జిబిటర్ల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, డి. సురేష్ బాబు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎగ్జిబిటర్లు తమ సమస్యలను, ఆర్థిక ఇబ్బందులను నిర్మాతలకు వివరించినట్లు సమాచారం.థియేటర్ల నిర్వహణ ఖర్చులు పెరిగిపోయాయని, అద్దె పద్ధతి వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఎగ్జిబిటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. "అద్దె ప్రాతిపదికన థియేటర్లను ఇకపై నడిపించలేం. మాకు పర్సంటేజీ రూపంలోనే వాటా కావాలి. అప్పుడే మాకు గిట్టుబాటు అవుతుంది," అని వారు తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఈ మేరకు తమ డిమాండ్లను, నిర్ణయాన్ని వివరిస్తూ నిర్మాతలకు అధికారికంగా ఒక లేఖ రాయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, జూన్ 1 నుంచి విడుదల కావాల్సిన పలు సినిమాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా చిత్రాల విడుదలకు ఇబ్బందులు తలెత్తవచ్చని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఎగ్జిబిటర్ల నిర్ణయంతో తెలుగు సినిమా పరిశ్రమలో కొత్త చర్చ మొదలైంది. ఈ సమస్యకు నిర్మాతలు, ఎగ్జిబిటర్లు కలిసి ఎలాంటి పరిష్కారం కనుగొంటారో చూడాలి.